ఘనంగా పొలాల అమావాస్య

రైతులు ఎడ్ల పొలాల అమావాస్య పండుగను గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఆవులను, ఎడ్లను అందంగా అలంకరించి ప్రత్యేక పూజలు చేసి నైవేద్యాన్ని సమర్పించారు. అనంతరం ఆలయాల చుట్టూ ప్రదక్షిణలు చేసి పూజలు చేశారు. మట్టితో తయారు చేసిన బసవన్నలను ఇంట్లో పెట్టి పూజలు చేశారు. ఎడ్లు లేకపోవడంతో కొన్ని గ్రామాల్లో ఆలయాల చుట్టూ ట్రాక్టర్లు తిప్పారు. – సాక్షి, నెట్‌వర్క్


జలాల్‌పూర్‌లో ఆలయం చుట్టూ ఎడ్లను తిప్పుతున్న రైతులు


బోధన్‌లో మారుతి మందిరంలో ఎడ్లకు పూజలు


నందిపేట మండలం ఉమ్మెడలో..


రుద్రూర్‌లో..


పోతంగల్ మండలం కల్లూర్‌లో ట్రాక్టర్ల ర్యాలీ


ఆర్మూర్‌లో పూజలు చేస్తున్న రైతు కుటుంబం


సాలూరలో..

క్లుప్తంగా

వ్యక్తిత్వ వికాసంపై అవగాహన

వర్ని : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం వ్యక్తిత్వ వికాసం – ప్రేరణపై అవగాహన సదస్సును నిర్వహించారు. సదస్సుకు జిల్లా ఇంటర్ మీడియట్ విద్యాధికారి రఘురాజు హాజరై విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ప్రిన్సిపాల్ రవికుమార్ పాల్గొన్నారు.

తెగుళ్లపై రైతులకు..



రుద్రూర్ : మండలంలోని రాణంపల్లిలో గురువారం సిరిసిల్ల వ్యవసాయ కళాశాల విద్యార్థులు పర్యటించి రైతులతో ముచ్చటించారు. ప్రస్తుత సీజన్‌లో వరి పంటపై బ్యాక్టీరియా ఎండాకు తెగులు ఆశిస్తోందని తెలిపారు. ఈ తెగులు లక్షణాలు, నివారణ చర్యలు రైతులకు వివరించారు. ప్లాంట మైసిన్ 0.4గ్రా, కాపర్ ఆక్సిక్లోరైడ్ 3గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని సూచించారు. వ్యవసాయ విద్యార్థులు అనిల్, ఆంజనేయులు అభిరామ్, గురువరణ్, పవన్ పాల్గొన్నారు.

ప్రశాంత్‌రెడ్డికి మద్దతు

కమ్మర్‌పల్లి : మండలంలోని కోనాసముందర్‌కు చెందిన విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు మంత్రి ప్రశాంత్‌రెడ్డికి మద్దతు ప్రకటించారు. గురువారం సంఘ సభ్యులు 36 మంది సమావేశమై త్వరలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రశాంత్‌రెడ్డికి మద్దతు తెలుపుతూ తీర్మానం చేశారు. ప్రతిని బీఆర్ఎస్ నాయకులకు అందజేశారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

బాల్కొండ: పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని కిసాన్‌నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది సూచించారు. గురువారం బాల్కొండలో ఇంటికి జ్వరం సర్వే నిర్వహించారు. దోమలతో విష జ్వరాలు ప్రబలే అవకాశం ఉందన్నారు. మలేరియా సబ్‌యూనిట్ అధికారి మురళి, సిబ్బంది పాల్గొన్నారు.

గురుకుల విద్యార్థినుల క్షేత్ర పర్యటన

ఆర్మూర్‌టౌన్ : ఆర్మూర్ హౌసింగ్ బోర్డు కాలనీలో గల తెలంగాణ సాంఘీక సంక్షేమ మహిళా గురుకుల కళాశాలకు చెందిన డిగ్రీ విద్యార్థులు గురువారం జిల్లాలో క్షేత్ర పర్యటన చేశారు. జిల్లాలోని నీలకంఠేశ్వరాలయం, రఘునాథ ఆలయం(ఖిల్లా), డిచ్‌పల్లి రామాలయం, తెలంగాణ వర్సిటీలోని కళాశాలలను, ల్యాబ్‌లను, కలెక్టరేట్‌ను సందర్శించారు. ప్రిన్సిపాల్ ధనవేణి, అధ్యాపకులు హఫీజ, గీత, సుజాత ఉన్నారు.

నర్సరీ తనిఖీ

బోధన్ : సాలూరలోని గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని గురువారం జెడ్పీ సీఈవో గోవింద్ తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం హరితహారం నర్సరీని సందర్శించి మొక్కలను పరిశీలించారు. ఎంపీడీవో పర్భన్న, ఎంపీవో మధుకర్ పాల్గొన్నారు.

బోధన్‌లో 17 టెట్ పరీక్షా కేంద్రాలు

బోధన్‌టౌన్ : టెట్ పరీక్ష నిర్వహణలో భాగంగా బోధన్ పట్టణంలో 17 కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాల్లో 4080 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని, 238 మంది సిబ్బందిని పరీక్ష నిర్వహణ కోసం ఏర్పాటు చేశామని ఎంఈవో నాగ్‌నాథ్ తెలిపారు.

హిందీ భాషా దినోత్సవం

పెర్కిట్/బోధన్/కమ్మర్‌పల్లి: పలు పాఠశాలల్లో గురువారం హిందీ భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆర్మూర్ మండలం అంకాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, బోధన్ విజయ్ హైస్కూల్‌లో, కమ్మర్‌పల్లి కేజీబీవీలో హిందీ దివస్ జరిపారు. అంకాపూర్‌లో హెచ్‌ఎం రఘుపతి, ఉపాధ్యాయులు మధుమతి, ఉదయశ్రీ, కృష్ణవేణి, నర్సయ్య, సుహాసిని, బోధన్‌లో పాఠశాల మేనేజర్ ఐఆర్ చక్రవర్తి, సతీష్ జోషి, బాలాజీ, జయశ్రీ, రేఖ, గంగాధర్, కమ్మరపల్లిలో ప్రత్యేకాధికారి గంగమణి పాల్గొన్నారు.

శాంతి కమిటీ సమావేశం

నవీపేట : గణేశ్ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని నిజామాబాద్ నార్త్ రూరల్ సీఐ సతీష్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ఎస్ ఆర్ గార్డెన్ లో గురువారం ఏర్పాటు చేసిన శాంతి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. భక్తిశ్రద్ధలతో ఉత్సవాలను జరుపుకోవాలని సూచించారు. తహసీల్దార్ ధన్వాల్, ఎంపీడీవో సాజిద్ అలీ, ఎస్సై యాదగిరి, నాయకులు బుచ్చన్న, అబ్బన్న, రామ్‌రెడ్డి, ఈఎం గంగాధర్, రాజారెడ్డి, సూరిబాబు, రాజేందర్ గౌడ్, అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీల దిష్టిబొమ్మల దహనం

నందిపేట్: మండల కేంద్రంలో ధర్మ సమాజ్ పార్టీ (డీఎస్పీ) ఆధ్వర్యంలో గురువారం వివిధ పార్టీలకు చెందిన దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఏడు శాతం లేని అగ్రకులాలు ఆధిపత్యాం చేయటం ఏంటని ప్రశ్నిస్తూ బస్టాండ్ వద్ద బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీల దిష్టిబొమ్మను దహనం చేశారు. స్థానిక అంబేడ్కర్ విగ్రహం నుంచి ర్యాలీగా బయలుదేరి బస్టాండ్ ఎదురుగా నినాదాలు చేస్తూ ధర్నా చేశారు. డీఎస్పీ జిల్లా అధ్యక్షుడు సుమన్, ప్రేమ్ కుమార్, మహిపాల్, శ్రీకాంత్, భూమేష్, బద్రి, సాగర్, అజయ్, నరేష్, మనోజ్, సురేష్, లవన్, రాకేశ్, సాయికుమార్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న అంగన్‌వాడీ టీచర్ల సమ్మె


పెర్కిట్‌లోని ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట సమ్మె చేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు

కమ్మర్‌పల్లి: తమ డిమాండ్లను నెరవేర్చాలని సమ్మె బాట పట్టిన అంగన్‌వాడీ ఉపాధ్యాయులు గురువారం కమ్మర్‌పల్లిలో వినూత్న రీతిలో నిరసన తెలిపారు. సమ్మె శిబిరం వద్ద బతుకమ్మను ఆడి నిరసన తెలిపారు.

బోధన్ రూరల్ : బోధన్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీ టీచర్ల సమ్మెకు గురువారం కాంగ్రెస్ నాయకులు మద్దతు తెలిపారు. గంగా శంకర్, పాషా, హరికాంత్ చారి, నాగేశ్వర్ రావు, మందర్న రవి, విష్ణువర్ధన్‌రెడ్డి సమ్మెలో కూర్చొని వారికి సంఘీభావం తెలిపారు.

పెర్కిట్ : రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ టీచర్లను పర్మినెంట్ చేయాలని ఆర్మూర్ ప్రాజెక్ట్ అధ్యక్షురాలు చంద్రకళ డిమాండ్ చేశారు. పెర్కిట్ ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీ టీచర్ల సమ్మె కొనసాగుతోంది. సమ్మెకు ఎస్ఎఫ్ఐ ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి సిద్ధాల నాగరాజు మద్దతు తెలిపారు. లక్ష్మి, అరుణ, సునంధ తదితరులు పాల్గొన్నారు.

మైనారిటీల సంక్షేమానికి ప్రాధాన్యత

ఆర్మూర్ : బీఆర్ఎస్ ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తుందని పీయూసీ చైర్మన్, ఆర్మూర్ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో పట్టణానికి చెందిన పలువురు మైనారిటీ యువకులు గురువారం కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరారు.


బీఆర్ఎస్‌లో చేరుతున్న ముస్లిం యువకులు

టైసిన్ అహ్మద్, మహ్మద్ మెయిన్ ఖద్రి, ఎంకే నయీం, జకీర్ ఉన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

బాల్కొండ: బాల్కొండ మండల పరిధిలో పలు గ్రామాలకు చెందిన 29 మందికి సీఎం సహాయ నిధి చెక్కులను గురువారం గురువారం మండల కేంద్రంలో నాయకులు అందజేశారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బద్దం ప్రవీణ్‌రెడ్డి, వైస్ ఎంపీపీ శ్రీకాంత్, లింగాగౌడ్, వెంకటేశ్, తౌటు గంగాధర్, విద్యాసాగర్ పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి: మండలంలో 36 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ప్రజాప్రతినిధులు, నాయకులు మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో అందజేశారు. ఎంపీపీ గౌతమి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రేగుంట దేవేందర్,ఏనుగు గంగారెడ్డి, చింత గణేష్, బైకని మహేష్, తెడ్డు కిరీటి పాల్గొన్నారు.

వేల్పూర్: వేల్పూర్ మండలం కొత్తపల్లి ఎస్ గ్రామంలో ఏనుగు రత్నమ్మకు సీఎం సహాయనిధి చెక్కును బీఆర్ఎస్ నాయకులు అందజేశారు. సర్పంచ్ ఆరె నితీష్‌కుమార్, ఉపసర్పంచ్ లింబాద్రిగౌడ్, గడ్డం నర్సారెడ్డి, బాల్‌రెడ్డి పాల్గొన్నారు.


కమ్మర్‌పల్లిలో చెక్కులు అందజేస్తున్న నాయకులు

మాక్లూర్: మండలంలోని గుంజ్లీ గ్రామంలో బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను గురువారం అందజేశారు. గోపు రంజిత్, సర్పంచ్ గుండారం శేఖర్, అడేందర్, శివరామకృష్ణ, సుధాకర్, శంకర్, సాయన్న, రాజు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మల దహనం

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ గురువారం ఆర్మూర్, బోధన్, బాల్కొండ నియోజకవర్గాల్లో గురువారం బీజేపీ నాయకులు సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేశారు. మండల కేంద్రాలు, గ్రామాల్లో నిరసన తెలిపారు. నాయకులు మాట్లాడుతూ.. కిషన్‌రెడ్డి నిరుద్యోగ దీక్ష భగ్నం చేయడాన్ని ఖండించారు. ఆయన అరెస్ట్ అప్రజాస్వామిక చర్య అన్నారు. సీఎం కేసీఆర్ నిరుద్యోగులను మోసం చేశారన్నారు. – సాక్షి, నెట్‌వర్క్


సాలూరలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న బీజేపీ నాయకులు


మాక్లూర్‌లో..


డొంకేశ్వర్‌లో..


బోధన్ అంబేద్కర్ చౌరస్తాలో..


నవీపేటలో..


రెంజల్ మండలం సాటాపూర్‌లో..


మోర్తాడ్‌లో నిరసన తెలుపుతున్న నాయకులు

ఆశావర్కర్లను బెదిరించడం సరికాదు

రుద్రూర్ : అంగన్‌వాడీ సెంటర్లలో ఆశా కార్యకర్తలు విధులు నిర్వర్తించాలని వైద్య శాఖ అధికారులు బెదిరించడం సరికాదని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి నన్నేసాబ్ అన్నారు. గురువారం రుద్రూర్ మండల సమీకృత కార్యాలయం వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తలు ఆందోళన చేశారు. ఆశావర్కర్లు అంగన్‌వాడీ కేంద్రాల్లో పనిచేయకపోతే ఉద్యోగాలు తొలగిస్తామని వైద్యశాఖ అధికారులు బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. అంగన్‌వాడీ సిబ్బంది సమ్మెకు ఆశాకార్యకర్తల యూనియన్ మద్దతు తెలుపుతుందన్నారు. యేషాల గంగాధర్, వాణీ, భూలక్ష్మి, ప్రవళిక, పుష్ప, నిర్మల పాల్గొన్నారు.


మాట్లాడుతున్న నన్నేసాబ్

కార్యవర్గం ఎన్నిక..

సహస్రార్జున మందిర నిర్మాణ కమిటీ

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని నవనాథ సిద్దుల గుట్టపై క్షత్రీయ సమాజ్ ఆధ్వర్యంలో నిర్మించే సహస్రార్జున మందిర నిర్మాణ కమిటీని గురువారం ఎన్నుకున్నారు. కన్వీనర్‌గా డీకే రాజేష్, కో కన్వీనర్‌గా హాజారి సతీష్‌ను సమాజ్ అధ్యక్ష, కార్యదర్శులు మదన్ మోహన్, గంగమోహన్ నియమించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పండిత్ వినీతపవన్, పండిత్ ప్రేమ్, రెడ్డిప్రకాష్, జెస్సు ఆనంద్, వైద్య రవీందర్, పడాల్ గణేష్ పాల్గొన్నారు.

పాస్టర్ అసోసియేషన్ కమిటీ

ఆర్మూర్‌టౌన్ : పట్టణంలోని పాస్టర్స్ భవన్‌లో గురువారం ఆర్మూర్ మండల పాస్టర్స్ అసోసియేషన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎం ప్రకాష్, ఉపాధ్యక్షుడిగా డాక్టర్ దైవ చిత్తం, కార్యదర్శిగా ఆగస్టు, ఉప కార్యదర్శిగా పాస్టర్ బెన్హర్, కోశాధికారిగా షద్రక్, ఉప కోశాధికారిగా పాస్టర్ రాకేష్, సలహాదారులుగా బండి ప్రసాద్, ఇమ్మానియేల్, సునీల్ ఎన్నికయ్యారు.

నియామకం

కమ్మర్‌పల్లి: కాంగ్రెస్ ఓబీసీ సెల్ కమ్మర్‌పల్లి మండలాధ్యక్షుడిగా మండలంలోని హాసాకొత్తూర్ గ్రామానికి చెందిన కుందేటి శ్రీనివాస్ నియమితులయ్యారు. గురువారం ఈ మేరకు కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి నియామకపు ఉత్తర్వులు జారీ చేశారు.

రూ.2లక్షల రుణమాఫీ చేస్తాం



మోర్తాడ్ : కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి రాగానే రూ.రెండు లక్షల పంట రుణం మాఫీ చేస్తామని ఆ పార్టీ నాయకుడు ముత్యాల సునీల్‌రెడ్డి హామీ ఇచ్చారు. గురువారం దొన్కల్, సంతోష్‌నగర్‌లలో పల్లె పల్లెకు – గుండె గుండెకు కాంగ్రెస్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.లక్ష మాఫీ అని చెప్పి వడ్డీకి సరిపడేంత డబ్బులు కూడా ఇవ్వడం లేదన్నారు.

'తెలంగాణలో బీజేపీ గెలుపు ఖాయం'



పెర్కిట్ : రానున్న ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ గెలుపు ఖాయమని ఆ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ విజయభారతి ధీమా వ్యక్తం చేశారు. ఆలూర్ మండలంలోని దేగాం గ్రామంలో మేరా మట్టి..మేరా దేశ్ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి మట్టిని సేకరించారు. ప్రజలు బీజేపీని ఆశీర్వదించాలని కోరారు. మారంపల్లి గంగాధర్, సురేష్‌యాదవ్, గంగాధర్, యాదగిరి పాల్గొన్నారు.

పండుగలను ప్రశాంతంగా జరుపుకోవాలి



వర్ని : పండుగలను ప్రజలందరూ ఆహ్లాదకరమైన వాతావరణంలో ప్రశాంతంగా జరుపుకోవాలని స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి సూచించారు. మండలంలోని కోకల్ దాస్ తండాలో గురువారం శ్రీకృష్ణ జన్మాష్టమి ముగింపువేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. జన్మాష్టమి వేడుకలను మధుర లంబాడీలు నెల రోజులపాటు నిష్ఠగా జరుపుకోవడం అభినందనీయమన్నారు. వీరి ఆచారాలను ప్రతి ఒక్కరూ పాటిస్తే ఆరోగ్యపరంగా బాగుంటుందన్నారు. జెడ్పీటీసీ హరిదాసు, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు వెలగపూడి గోపాల్, గిరి పాల్గొన్నారు.

చిన్నారిని అభినందించిన మంత్రి


చిన్నారిని అభినందిస్తున్న మంత్రి ప్రశాంత్‌రెడ్డి


బీఆర్ఎస్‌లో చేరుతున్న నాగంపేట్ గ్రామస్తులు

బాల్కొండ : బాల్కొండ శాంభవి పాఠశాల ఒకటో తరగతి విద్యార్థి వాసం స్మరసాని మండల స్థాయి క్రీడల ప్రారంభ వేదికలో చేసిన భరత నాట్యానికి మంత్రి ప్రశాంత్‌రెడ్డి ఫిదా అయ్యారు. చిన్నారి నృత్యాన్ని తిలకించి ఆనందం వ్యక్తం చేశారు. ఎవరి దగ్గర శిక్షణ లేకుండా సొంతంగా భరత నాట్యం నేర్చుకోవడం అభినందనీయమన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక

వేల్పూర్ : సీఎం కేసీఆర్ జనరంజక పరిపాలన, బాల్కొండ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై ప్రజలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని రోడ్లు, భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి పేర్కొన్నారు.

ముప్కాల్ మండలం నాగంపేట్ గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు భారీగా మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఆయన కుండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

కేజీబీవీ పాఠశాలల తనిఖీ




మాక్లూర్ కేజీబీవీని తనిఖీ చేస్తున్న కాంప్లెక్స్ అధికారి, రెంజల్‌లో వంట గదిని పరిశీలిస్తున్న ఎంపీడీవో

రెంజల్ : రెంజల్‌లోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాన్ని గురువారం అధికారులు, నాయకులు తనిఖీ చేశారు. ఇటీవల భీంగల్‌లోని కేజీబీవిలో ఫుడ్‌పాయిజన్ అయిన సంఘటన దృష్టా అధికారులు అప్రమత్తమయ్యారు. ఎంపీడీవో శంకర్, రెంజల్ సర్పంచ్ మర్ల రమేశ్‌కుమార్, ఎంఈవో రామారావ్, ఎంపీవో గౌస్ పాఠశాలను సందర్శించారు. వంట గదితో పాటు బియ్యం నిల్వలను పరిశీలించారు. బాలికలకు నాణ్యమైన భోజనం అందించాలని నిర్వాహకురాలు శ్యామలకు సూచించారు.

మాక్లూర్ : మాక్లూర్‌లోని కేజీబీవీ పాఠశాలను గురువారం మండల కాంప్లెక్స్ అధికారి శ్రీహరి తనిఖీ చేశారు. వంటశాలతో పాటు తరగతి గదులను పరిశీలించారు. తాజా కూరగాయలు మాత్రమే వండి పెడుతూ వంట గదిలో శుభ్రత పాటించాలని ఇన్‌చార్జి ప్రత్యేకాధికారి సవితకు సూచించారు.

సినిమాలు | తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)

స్క్రీన్-1 – వాంగురే బంగారు రాజా (తెలుగు) - 10.10, 7.10 రామన్న యూత్: 1.00 ఖుషి: 3.45, బిచ్చగాడు: 10.00

స్క్రీన్-2 – మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి -10.00, 1.10, 4.20, 7.30, 10.40

స్క్రీన్-3 – మార్క్ ఆంటోని : 10.10, 1.20, 7.05, 10.15

స్క్రీన్-4 – జవాన్ (తెలుగు)- 11.00, 2.35, జవాన్ (హిందీ)- 6.10, 9.45

సంక్షిప్తం

పేకాట స్థావరంపై దాడి

డొంకేశ్వర్(ఆర్మూర్): డొంకేశ్వర్ మండలం నికాల్‌పూర్ శివారులో పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు గురువారం దాడి చేశారు. ఐదుగురిని పట్టుకొని రూ.2వేల వరకు నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై రాహుల్ తెలిపారు.

ఓటరుగా నమోదు చేసుకోవాలి

ఆర్మూర్‌టౌన్: 18 ఏళ్లు నిండిన ప్రతిఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని కౌన్సిలర్ ఖాందేష్ సంగీత అన్నారు. పట్టణంలోని రెండో వార్డులో గురువారం ఓటరు నమోదు కేంద్రం ఏర్పాటు చేశారు. షాహిద్, పృథ్విరాజ్, నర్సారెడ్డి, సత్యం, సాయినాథ్ పాల్గొన్నారు.

మదర్సా విద్యార్థులకు దుస్తుల పంపిణీ

వేల్పూర్: వేల్పూర్‌లోని మదర్సా విద్యార్థులకు మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి వితరణ చేసిన దుస్తులను స్థానిక నాయకులు గురువారం పంపిణీ చేశారు. మదర్సా నిర్వాహకులకు రూ.10 వేలు అందజేశారు. రేగుల్ల రాములు, నల్ల రమేశ్, మొండి మహేశ్, మోయిజ్, అజీజ్ పాల్గొన్నారు.

మండపాల నిర్వాహకులు పేర్లు నమోదు చేసుకోవాలి

వేల్పూర్: వేల్పూర్ మండలంలో వినాయక మండపాలు నెలకొల్పే వారు తమ మండపాల పేర్లను పోలీసు శాఖ వారు జారీ చేసిన లింకు ద్వారా నమోదు చేసుకోవాలని ఎస్సై వినయ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. రిజిస్ట్రేషన్ చేసుకోవడం రాని వారు పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలన్నారు.

డ్రెయినేజీ పనులకు భూమిపూజ

వర్ని(మోస్రా): మండలంలోని చింతకుంటలో రూ.మూడు లక్షలతో నిర్మించనున్న సీసీ డ్రెయినేజీ పనులకు సిద్దులగుట్ట ఆలయ కమిటీ చైర్మన్ వంగా సాయాగౌడ్ గురువారం భూమిపూజ చేశారు. ఉప సర్పంచ్ నాగులగామ స్వామి, కళ్లేడి సాయి రెడ్డి, దెబ్బడి జీవన్ పాల్గొన్నారు.

పనులను నాణ్యతతో చేపట్టాలి

వర్ని(చందూర్): పనులను నాణ్యతతో చేపట్టాలని చందూర్ సర్పంచ్ కర్లం సాయిరెడ్డి సూచించారు. మండలంలోని సుబ్బారావు క్యాంపు నుంచి హుమ్నాపూర్ ఎక్స్ రోడ్ వరకు రూ.40 లక్షలతో నిర్మిస్తున్న మెటల్ రోడ్డు పనులను గురువారం ఆయన పరిశీలించారు. రైతులు పుల్లయ్య, శ్రీనివాస్ రెడ్డి, నవీన్ రెడ్డి, సతీష్ రెడ్డి, ముజ్జు పాల్గొన్నారు.

కార్మిక కుటుంబాలను ఆదుకోవాలి

బోధన్: ఎన్డీఎస్ఎల్ మూసివేతతో ఉపాధి కోల్పోయిన కార్మిక కుటుంబాలను బకాయి వేతనాలు చెల్లించి ఆదుకోవాలని ఫ్యాక్టరీ కార్మిక నాయకుడు నాగేశ్వర్‌రావు కోరారు. బకాయి వేతనాలు చెల్లించాలని, చనిపోయిన కార్మిక కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా అందించాలని డిమాండ్లతో ఫ్యాక్టరీ ఎదుట కార్మికులు చేపట్టిన రిలే నిరహార దీక్షలు గురువారం నాటికి 41 వ రోజుకు చేరాయి.

చిన్నారులకు అన్నప్రాసన

రెంజల్: పోషణ్ మాసోత్సవాల్లో భాగంగా మండలంలోని వీరన్నగుట్ట గ్రామంలో గురువారం అంగన్‌వాడీ చిన్నారులకు అన్నప్రాసన నిర్వహించారు. సర్పంచ్ బైండ్ల రాజు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రమీలారాణీ పాల్గొన్నారు.

దత్తసాయి ఆలయంలో అన్నదానం

పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మండలంలోని చేపూర్ దత్త సాయి ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. అన్నదాతగా లింగగౌడ్ వ్యవహరించారు. సర్పంచ్ సాయన్న, ఎంపీటీసీ బాల నర్సయ్య పాల్గొన్నారు.